# పత్రికా ప్రకటన

**తేది: 04.02.201**

## ఛాంపియన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి అబ్బురపరచిన చిన్నారి హాసినిని అభినందించిన జాయింట్ పోలీస్ కమీషనర్

విజ్ఞానం మరియు గణితానికి సంబంధించిన వివిధ అంశాలను అవలీలగా చెప్పి అబ్బురపరిచే జ్ఞాపక శక్తితో వివిధ ప్రదర్శనల ద్వారా ప్రతిభ చూపి పోలీస్ ఉన్నతాధికారులు, ప్రముఖుల ప్రసంసలు అందుకున్న చిన్నారి హాసిని అందరికీ సుపరిచితమే. సీతారాంపురం ఐకాన్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్ గారు మరియు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముకులు చిన్నారి హాసిని అద్భుతమైన జ్ఞాపక శక్తితో ప్రతిభ ప్రదర్శించిందని కొనియాడి, భవిష్యత్తులో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

పోలీస్ కమీషనర్ కార్యాలయం పరిపాలనా విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ మున్నంగి ఉమాశంకర్ కుమార్తె హాసిని (7) స్థానికంగా ఐకాన్ పబ్లిక్ స్కూల్‌లో 2వ తరగతి చదువుతుంది. చిన్న వయస్సులోనే 194 దేశాల పేర్లు వాటి రాజధానులు, భాతరదేశంలో రాష్ట్రాలు వాటి రాజధానులు, ఆంధ్రప్రదేశ్ జిల్లాలు వాటి ప్రధాన కేంద్రాలు, భాతరదేశ ప్రెసిడెంట్లు, ప్రధానులు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు, గవర్నర్లు, ప్రస్తుత రాష్ట్ర మంత్రులు పేర్లు అవలీలగా చెప్పగలుగుతుంది. అలాగే గణితంలో డబుల్ డిజిట్స్ మల్టిఫికేషన్, డబుల్ & త్రిపుల్ డిజిట్స్ ఎడిషన్స్, 150 వరకు స్క్వేర్స్, 3 లక్షల వరకు స్క్వేర్ రూట్స్ చేయగలుగుతుంది. వీటితో పాటు 1901 నుండి 2100 సం॥ వరకు క్యాలెండర్ ఆయా తేదీల్లో వచ్చే వారాల పేర్లు చెప్పడం, బేసి సంఖ్య మ్యాజిక్ స్క్వేర్స్ మరియు 4×4 మ్యాజిక్ స్క్వేర్స్, పిరియాడిక్ టేబుల్స్‌లో 118 మూలకాల పేర్లు, వాటి ఎలక్ట్రాన్‌ల అమరికలు చేయడంతో పాటు ఏదైనా ఇచ్చిన 64 పదాలను జ్ఞాపకం ఉంచుకుని ఆదే వరుసలో రిపీట్ చేయగలుగుతుంది.

ఈ నేపథ్యంలో ది.04.02.2018న నిర్వహించిన ఛాపియన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఎంట్రీలో అబ్బురపరిచే జ్ఞాపక శక్తిని ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పిరియాడికల్ టేబుల్‌లోని 118 మూలకాలు వాటి కాన్ఫిగరేషన్, గణితంలో 150 వరకు వర్గాలను నోటిద్వారా అవలీలగా చెప్పడం జరిగింది మరియు 200 సంవత్సరాల క్యాలిండర్‌లోని తేదీలలోని రోజులను వివరించడం, మ్యాజిక్‌స్కేర్స్‌ను అక్కడకు విచ్చేసిన వారు అడిగిన మొత్తం వచ్చేటట్లు చూడకుండా కళ్ళుమూసుకుని పూరించి అందరిని అబ్బుర పరచినది.

ఛాపియన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపకులు డా॥ శ్రీ పట్టాభిరామ్ తుర్లపాటి గారు, డా॥ శ్రీమతి శాంతిదేవి గారు స్వయంగా చిన్నారి హసినీని పరిక్షించి ఛాపియన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు నమోదు చేసి జ్ఞాపికను మరియు ధ్రువపత్రాని అందచేయడం జరిగింది.

ఛాపియన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ చిన్నారి ప్రదర్శించిన పిర్యాడిక్ టేబుల్ అంశం చాల క్లిష్టమైనది అని దీనిని పెద్దవారికి కూడా కష్టతరమైనది అని అలాంటి దానిని ఈ చిన్నారి అవలీలగా ప్రదర్శించి మరియు ఒక రంగాని పరిమితం అవ్వకుండా వివిద అంశాలలో ప్రతిభను కనపర్చిందని అందుకు గాను ఈ చిన్నారికి బహూముఖ ప్రగ్నాశాలిగా అవార్డును ఇవ్వడం జరిగింది.

కార్యక్రమంలో ఐజిపి శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, సౌత్‌జోన్ ఏసిపి శ్రీ కె.శ్రీనివాసరావు గారు, ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్యన్నారాయణ గారు, ఛాపియన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపకులు డా॥ శ్రీ పట్టాభిరామ్ తుర్లపాటి గారు, డా॥ శ్రీమతి శాంతిదేవి గారు, ఐకాన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్స్‌ఫల్ గారు మరియు యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --